క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీలో చేరిక



టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరుతున్న నాయకులు

రొద్దం: శేషాపురం గ్రామంలో టీడీపీ నుంచి 13 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక నాయకుల ఆధ్వర్యంలో మంత్రి భర్త శ్రీచరణ్ రెడ్డి సమక్షంలో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి చరణ్‌రెడ్డి కండువాలు వేసి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాల మంజునాథ్, చాకిల బూస్వామి, వడ్డి ధనుంజయ్, వి.చంద్ర, కురుబ శ్రీనివాసులు, వి.అశ్వర్థప్ప, వి.గోవిందప్ప, బాలాజీరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వి.రామాంజినప్ప, కురుబ గోవిందప్ప, బాబు, సంజీవప్ప ఉన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ బి.తిమ్మయ్య, జేసీఎస్ కన్వీనర్ రవి, మండల నాయకులు అక్కులప్ప, మారుతీరెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, నరసింహులు, ఎస్.నారాయణరెడ్డి, సి.నారాయణరెడ్డి, రాజ్‌గోపాల్‌రెడ్డి, మహేశ్వరరెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, స్థానిక నాయకులు సుధాకర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, రవింద్రరెడ్డి, శివ, నాగేంద్ర, కలమాలకర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, బూదిపల్లి రాము పాల్గొన్నారు.

వలంటీర్ కుటుంబానికి ఆర్థిక సాయం



వినోద్‌కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న చరణ్‌రెడ్డి తదితరులు

గోరంట్ల: పుట్టగుండ్లపల్లి గ్రామ సచివాలయ పరిధిలో విధులు నిర్వహిస్తున్న వలంటీర్ వినోద్‌కుమార్ నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నేత చరణ్‌రెడ్డి తో పాటు స్థానిక నాయకులు వలంటీర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం చరణ్‌రెడ్డి వినోద్‌కుమార్ కుటుంబ సభ్యులకు 20 వేల ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పాలేజయరాంనాయక్, స్థానిక సర్పంచ్ నార్సిరెడ్డి, ఎంపీటీసీ ఓబుళరెడ్డి, మండల నాయకులు గంపల వెంకటరమణారెడ్డి, నార్సింపల్లి శివారెడ్డి, పుట్టగుండ్లపల్లి శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బండారు ఉత్సవం



మేకపోతుకు బండారు రాస్తున్న దృశ్యం

అమరాపురం: మండలంలోని కె.శివరం గ్రామంలో వెలసిన కరియమ్మ దేవి ఉత్సవాల్లో భాగంగా బండారు ఉత్సవాన్ని భక్తులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. బండారు ఉత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. అనంతరం కరియమ్మదేవికి ప్రత్యేకంగా అర్చకులు పూజలు చేశారు. భక్తులకు ఆలయ కమిటీ వారు ప్రసాద వినియోగం చేశారు. దీంతో కరియమ్మ ఉత్సవాలు ముగిసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

డాక్టరైన రైతు బిడ్డ



తల్లిదండ్రులతో సంకీర్తన

రొద్దం: ఆర్ మరువపల్లికి చెందిన రైతు బి.నారాయణరెడ్డి, సరస్వతి కుమార్తె బీఎన్ సంకీర్తన డాక్టర్ పట్టా సాధించింది. కర్ణాటక రాష్ట్రం మాండ్య మెడికల్ సైన్స్ కళాశాలలో ఎంబీబీఎస్ పూర్తి చేసింది. గురువారం డాక్టర్ పట్టా అందుకున్నట్లు సంకీర్తన తెలిపింది.

కొనసాగిన వలంటీర్ల రాజీనామా



గోనిపేటలో పంచాయతీ సెక్రటరీకి రాజీనామా పత్రాలను అందిస్తున్న వలంటీర్లు

పెనుకొండ రూరల్: చంద్రబాబు అనుచరుల ఫిర్యాదుతో ఎన్నికల కమిషన్ పింఛన్ పంపిణీ విధులకు తమను దూరం చేయడాన్ని నిరసిస్తూ వలంటీర్లు తమ ఉద్యోగాలకు రాజీనామా చేశారు. రాంపురం, సచివాలయంలో 14 మంది, గోనిపేట సచివాలయంలో ఏడుగురు శుక్రవారం రాజీనామాలు చేసినట్లు అధికారులు తెలిపారు.

పింఛన్ల కోసం పడిగాపులు



హిందూపురంలో మండుటెండలో పింఛన్ కోసం నిరీక్షిస్తున్న పింఛన్‌దారులు

హిందూపురం/లేపాక్షి: ఒకటో తేదీ వచ్చిందంటే తెల్లవారక ముందే వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి పింఛన్ సొమ్ము అందజేసేవారు. అలాంటి వలంటీర్లు పింఛన్లు అందజేయకుండా చంద్రబాబు అడ్డుకున్నారు. గురువారం వృద్ధులు, వితంతువులు పింఛన్ల కోసం సచివాలయాల దగ్గరికి వెళ్లారు.

మండుటెండను లెక్కచేయకుండా పింఛన్ సొమ్ము కోసం పడిగాపులు కాశారు. చంద్రబాబు.. ఇనాళ్లు పింఛన్ కోసం ఇబ్బంది పడలేదు. నాటి కష్టాలు మళ్లీ తెచ్చావు. తిండితిప్పలు లేకుండా ఇలా ఏడిపిస్తావా? మా ఉసురు నీకు తప్పకుండా తగులుతుందని పలువురు వృద్ధులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.

బారులుదీరిన పింఛన్‌దారులు

పెనుకొండ రూరల్: పింఛన్ సొమ్ము కోసం పింఛన్‌దారులు సచివాలయాల వద్ద బారులు తీరారు. మండలంలోని గుట్టూరు, కురుబవాండ్లపల్లి, రాంపురం సచివాలయాల వద్ద వృద్ధులు, దివ్యాంగులు పడిగాపులు కాశారు. చంద్రబాబు నిర్వాకంతో తమకు ఈ కష్టాలు వచ్చాయని పింఛన్‌దారులు వాపోయారు.

సచివాలయాల వద్ద పడిగాపులు

రొళ్ల: మండల వ్యాప్తంగా బుధవారం ప్రారంభమైన పింఛన్ పంపిణీ ప్రక్రియ గురువారం కూడా కొనసాగింది. ఎం.రాయాపురం సచివాలయం వద్ద మండుటెండను కూడా లెక్కచేయకుండా పింఛన్ కోసం లబ్ధిదారులు క్యూ కట్టారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ ప్రసాద్ మాట్లాడుతు మండల వ్యాప్తంగా గురువారం సాయంత్రం నాటికి 5,718 మంది పింఛన్ లబ్ధిదారులకు గాను 4,736 మందికి 82 శాతం పింఛన్ మొత్తాన్ని పంపిణీ చేశామన్నారు. మిగిలిన లబ్ధిదారులకు శుక్రవారం ఉదయం పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలిపారు.

పొద్దున్నుంచి కాచుకు కుర్చున్నా..



నాకు నడవడం చేతకాదు. మళ్లీ జనాలు ఎక్కువైపోతే పింఛన్ ఆలస్యంగా ఇస్తారనే ఉద్దేశంతో పొద్దున్నే సచివాలయానికి వచ్చాను. వలంటీర్లు ప్రతి నెలా ఇంటి వద్దకే వచ్చి పింఛన్ అందజేసే వారు. చంద్రబాబు చేసిన పనికి ముసలోళ్లంతా ఇబ్బందులు పడుతున్నారు. కాళ్లు ఈడ్చుకుంటూ వచ్చి కుర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పింఛన్‌కు ఓటుకు ఏం సంబంధం చెప్పండి. మాకు ఇష్టం వచ్చిన వారికి ఓటు వేస్తాం. ఇలా మోసం చేసే చంద్రబాబుకు ఎలా ఓటు వేసేది లేదు.

– నరసింహులు, 2వవార్డు, హిందూపురం

మా కష్టాలు మీకు తెలుస్తాయా?



దివ్యాంగులు, వృద్ధులు, వితంతవుల బాధలు చంద్రబాబుకు తెలియవు. ఎన్నికల పేరు చొప్పుకుని మాకు సకాలంలో పింఛన్ ఇవ్వకుండా అడ్డుపడటం మంచిది కాదు. అసలే ఎండలు ఆపై వడదెబ్బతో వృద్ధులు, వికలాంగులు బయటకు రాలేక ఇబ్బందులు పడుతున్నారు.

– మదర్‌సాబ్, లేపాక్షి

ఆశీర్వదించండి.. అండగా ఉంటా



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని మహిళలను కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి టీఎన్ దీపిక

• ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక

హిందూపురం: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామని ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక కోరారు. గురువారం హిందూపురం మండలంలోని మలుగూరు, రంగపురం గ్రామాల్లో ప్రచారం కొనసాగించారు. గ్రామాల్లో కలియ తిరుగుతూ ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదిస్తే అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. జగనన్న పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించారన్నారు. అవ్వతాతలకు ఒకటో తేదీన ఠంఛన్‌గా పింఛన్ చేతికి అందించే సదుపాయం కల్పించారు. నేడు టీడీపీ జనసేన బీజేపీ ముకుమ్మడిగా జగనన్న చేస్తున్న సంక్షేమాన్ని అడ్డుకోవడానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నారు. ఇంటికొచ్చే పింఛన్ అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిండితిప్పలు లేకుండా పడిగాపులు కాచే పరిస్థితికి తెచ్చారన్నారు. పేదల ఉసురు ఊరికే పోదన్నారు. ఇలాంటి పచ్చపార్టీకి, ఆ నాయకులకు బుద్ధి చెప్పే సమయం వచ్చిందన్నారు. దేవుని దయ ప్రజల ఆశీర్వాదం ఉన్నంత వరకు సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందుతాయన్నారు. ప్రతిపక్ష టీడీపీ ఎన్ని కుతంత్రాలు, కుట్రలు చేసినా ప్రజల సంక్షేమం కాంక్షించే వైఎస్సార్‌సీపీ గెలుపును ఆపలేరన్నారు. ఐదేళ్ల పాలనలో మీ కుటుంబానికి మేలు జరిగి ఉంటే ఫ్యాను గుర్తుకు ఓటు వేసి, గెలిపించాలని పిలుపునిచ్చారు.

బాలయ్యకు బుద్ధి చెప్పండి

ఎన్నికలు వస్తే తప్ప ఎమ్మెల్యే బాలకృష్ణ, టీడీపీకి ప్రజలు గుర్తుకు రారన్నారు. కనీసం పల్లెలు ఎలా ఉన్నాయని కన్నెత్తి చూసిన దాఖలాలు లేవని తెలిపారు. ఇలాంటి వ్యక్తులు మనకు అవసరమా? ఒకసారి ఆలోచించాలన్నారు. ఇనేళ్లు టీడీపీని నమ్మి గెలిపిస్తూ వచ్చారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రాము, సర్పంచ్ రమేష్, ఎంపీటీసీ తులసి, షామింతాజ్, నాయకులు ఎ.శేఖర్, శమలమ్మ, ఏకశప్ప, నరసింహమూర్తి, రాము, వెంకటేశప్ప, కొటిపి హనుమంతరెడ్డి, శ్రీరాంరెడ్డి, రాంమూర్తి, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతో అవ్వాతాతల కళ్లలో ఆనందం



ప్రార్థనలు చేస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్ దంపతులు, ముస్లింలు



పెనుకొండలో ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

• మంత్రి ఉషశ్రీ చరణ్
• పరిగి బోయపేటలో 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరిక

పరిగి: 'పొద్దుపొడవక ముందే ఇంటికి వచ్చి పింఛన్ సొమ్ము ఇప్పించి, కుశల ప్రశ్నలతో మాట్లాడిన వలంటీర్ సేవలను ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న కల్పించారని, చంద్రబాబు అవ్వతాతల కళ్లలో కన్నీరు మిగిల్చారు' అని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని బోయపేటలో టీడీపీకి చెందిన దాదాపు 30 కుటుంబాల వారు మంత్రి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈసందర్భంగా వారిని కండువాను వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో జగనన్న ప్రభంజనం మరోసారి సృష్టించబోతున్నారన్నారు. ఈసారి 175కు 175 అసెంబ్లీ స్థానాలను వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకుని మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగనన్న కూర్చుంటారన్నారు. సంక్షేమ రథసారధికి పట్టం కట్టి సంక్షేమ రాజ్యాన్ని ఏర్పరచుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

స్థానిక జామియా మసీదులో గురువారం మైనార్టీ నాయకుల ఇఫ్తార్ విందులో మంత్రి ఉషశ్రీ చరణ్, ఎంపీ అభ్యర్థి బోయశాంతమ్మ పాల్గొన్నారు. తొలుత మంత్రి ఉషశ్రీచరణ్, చరణ్‌రెడ్డి దంపతులకు ముస్లింలు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం మసీదులో దంపతులు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మైనార్టీ సోదరులు, మండల, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కొడిగెనహళ్లిలోని మైనార్టీ నాయకుడు రఫీక్ ఖాన్ ఇంట్లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మంత్రి ఉషశ్రీ పాల్గొన్నారు.

పెనుకొండ: నవరత్నాలతో ప్రతి కుటుంబంలో సంతోషం నెలకొందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమశాఖా మాత్యులు వైఎస్సార్‌సీపీ పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ పేర్కొన్నారు. పట్టణంలోని 6వ వార్డులో కౌన్సిలర్ షహనాబి, ఆమె భర్త యాసిన్ నేతృత్వంలో దర్గాపేట, కొత్తపేట ప్రాంతాలు, సాయంత్రం 17వ వార్డులోని మహదేవపల్లి, రాజేశ్వరికాలనీలో కౌన్సిలర్ రామాంజినేయులుతో కలిసి మంత్రి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఇంటింటికీ వెళ్లి 58 నెలల్లో ఆయా కుటుంబాలకు అందిన లబ్ధిని వివరించారు. రాష్ట్ర చరిత్రలో ఎవరూ చేయని విధంగా పేదలు, మహిళలు, ఇతర అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని రూ. 1.75 లక్షల కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి వేసి ఎక్కడా అవినీతి అన్న పదానికి తావు లేకుండా చేయారన్నారు. అర్హత వుంటే చాలు ఇంటి వద్దకే పథకాలు అందాయన్నారు. ఈ సందర్భంగా ప్రజలు రోడ్లు, డ్రైనేజీలు, కొళాయిలు, వీధిలైట్లు వేయించాలని ప్రజలు కోరారు. స్పందించిన మంత్రి వెంటనే పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనతోపాటు ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్

కార్యక్రమంలో మంత్రి భర్త చరణ్‌రెడ్డి, టౌన్ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బోయ నరసింహ, నగర పంచాయితీ వైస్ చైర్మన్ సునీల్, సింగిల్‌విండో అధ్యక్షుడు సూర్యప్రకాషరెడ్డి, కౌన్సిలర్ సుధాకరరెడ్డి, రఘునాథరెడ్డి, వైశాలి జయశంకరరెడ్డి, గుట్టూరు అంజినేయులు, కొండలరాయుడు, షామీర్, ఇర్షాద్, బోయబాబు, మురళీ, రాము, గణేష్, క్రిష్టప్ప, ఇస్మాయిల్‌సాబ్, ఖాజాపీర్, తిమ్మారెడ్డి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్సీపీలో చేరిక

సోమందేపల్లి: కేతగాని చెరువు గ్రామంలో టీడీపీకు చెందిన 15 కుటుంబాలు గురువారం రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీచరణ్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా పూసల సరోజమ్మ, సుబ్బన్న, రామకృష్ణప్ప, రాజుబాబు తదితరులకు మంత్రి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మాజీ కన్వీనర్ వెంకట రత్నం, సర్పంచ్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఓటుతో టీడీపీకి బుద్ధి చెప్పాలి



జీవీపాళ్యంలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప తదితరులు

• ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

మడకశిరరూరల్: త్వరలో జరగబోవు ఎన్నికల్లో టీడీపీకి ఓటుతో బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప కోరారు. గురువారం ఈరలక్కప్ప నాయకులతో కలిసి జీవీపాళ్యం, గోవిందాపురం పంచాయితీల్లోని గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి జగనన్నను మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ఈరలక్కప్ప మాట్లాడుతూ గెలుస్తాననే నమ్మకం లేకనే చంద్రబాబు, పవన్, బీజేపీలతో పొత్తు పెట్టుకున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజలు 80 శాతంపైగా ఓటర్లు జగనన్నే మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. వీపాళ్యంలో అంజినేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకరరెడ్డి, రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు వైఎస్ రవి శేఖర్‌రెడ్డి, రంగేగౌడ్,రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షుడు కాంతరాజు, జిల్లా ప్రధాన, సంయుక్త కార్యదర్శులు జీబీ శివకుమార్, వాగేష్, సత్యనారాయణ, శ్రీరాములు, గిరి, డైరెక్టర్ నేత్రవతి, ఎంపీపీలు కవిత, రేణుకమ్మ, రొళ్ల కవిత, జెడ్పీటీసీలు సరోజమ్మ, భూతరాజు, పట్టణ, మండల కన్వీనర్లు పుట్టకామప్ప,స్టూడియో శ్రీనివాసులు, రొళ్ల మాజీ కన్వీనర్ డాక్టర్ శివప్రసాద్, ఎంపీటీసీ తాళికేరమ్మ, మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్లు తిమ్మప్ప, నాగేంద్రయాదవ్, వివిధ కమిటీల సభ్యులు నరేష్‌రెడ్డి, సురంగాల శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, జయరామ్, ముద్దారెడ్డి, తిప్పేస్వామి, బాషా, బాలకృష్ణారెడ్డి, నాగభూషణరెడ్డి, తిప్పారెడ్డి, చంద్రశేఖర్, విజయరంగేగౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కుట్రతో పింఛన్‌దారులకు శాపం

మడకశిరరూరల్: టీడీపీ కుట్రతోనే పింఛన్‌దారులకు శాపంగా మారిందని మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప తెలిపారు. తర్వలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీని చిత్తుగా ఓడిస్తారన్నారు. గురువారం ముద్దారెడ్డి పాళ్యంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత నాలుగున్నారేళ్లు నుంచి ప్రతి నెలా 1న తెల్లవారజామునే వలంటీర్ ఇంటి తలుపు తట్టి పింఛన్ పంపిణీ చేశారు. వలంటీర్ సేవలను జీర్ణించుకోలేక చంద్రబాబునాయుడు కుట్రతోనే వలంటీర్ ఏప్రిల్ నుంచి పింఛన్ పంపిణీ చేయకూడదని ఆంక్షలు పెట్టడంతో పింఛన్‌దారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు కూడా పింఛన్‌దారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. వైఎస్సార్‌సీపీ పేదల సంక్షేమం కోసం పుట్టిందని, మరోసారి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశీర్వదించాలని కోరారు.

నేడు కొంకల్లులో ప్రచారం

గుడిబండ: మండలంలోని కొంకల్లు పంచాయతీ గ్రామాల్లో శుక్రవారం ఉదయం 9 గంటలకు ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మ ప్రచారం ఉంటుందని జేసీఎస్ మండల కన్వీనర్ కొంకల్లు శివకుమార్ తెలిపారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న జిల్లా సంయుక్త కార్యదర్శి జీబీ శివకుమార్

గుడిబండ: మండల పరిధిలోని కేకాతికి చెందిన నరేంద్రప్ప, గిరీష్, శివలింగప్ప, నాగభూషణ, నందకుమార్, దాదాపు 15 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో గురువారం చేరాయి. వీరికి జీబీ శివకుమార్ కండువాలు వేసి, పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో సర్పంచ్ అశ్వత్, రాష్ట్ర ఎస్టీ సెల్ జాయింట్ సెక్రెట్రరీ గిరిధర్, నాయకులు పాండు, నాగరాజుగుప్త, కుమార్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మొబైల్ వ్యాన్ ద్వారా వీడియో ప్రదర్శన

అమరాపురం: అమరాపురం బస్టాండ్‌లో మొబైల్ వ్యాన్ ద్వారా వీడియో ప్రదర్శనను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన సందేశాన్ని స్థానిక ప్రజలు వీక్షించారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

చిలమత్తూరు: మండల కేంద్రం సమీపంలోని బైరేకుంట వద్ద రోడ్డు దాటుతున్న జింకను తప్పించబోయి కాపుచెన్నంపల్లికి చెందిన ద్విచక్ర వాహనదారుడు గంగాధరప్ప అదుపుతప్పి కింద పడ్డాడు. ఈ ఘటనలో అతడి తలకు తీవ్ర గాయాలు కాగా.. అందులోనే ప్రయాణిస్తున్న మహిళకు స్వల్ప గాయాలయ్యాయి. హుటాహుటిన క్షతగాత్రులను హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

వ్యక్తికి గాయాలు

లేపాక్షి: చిలమత్తూరు మండలం గాద్రాలపల్లికి చెందిన నాగభూషణరెడ్డి తన ద్విచక్ర వాహనంలో లేపాక్షి వైపు వెళ్తుండగా.. మండల కేంద్రానికి సమీపంలో ఉన్న పిల్లిగుండ్లు కాలనీలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. గాయపడిన అతడు హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి



మల్లిరెడ్డిపల్లిలో ఓటు అడుగుతున్న నాయకులు

లేపాక్షి: హిందూపురం అసెంబ్లీ అభ్యర్థి దీపిక, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. గురువారం మండలంలోని కల్లూరు, మల్లిరెడ్డిపల్లి, బైరాపురం గ్రామాల్లో ప్రచారం చేశారు. జగనన్న చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వైఎస్సార్‌సీపీని గెలిపించాలన్నారు. పేద ప్రజలకు మేలు చేసే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకుందామన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు 600 హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే మేనిఫెస్టోను చెత్తబుట్టలోకి వేశారన్నారు. ఇలాంటి వారికి అవకాశం ఇవ్వకుండా వైఎస్సార్‌సీపీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గుడ్డంపల్లి వేణురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ, మండల కన్వీనర్ నారాయణ స్వామి, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ లీలావతి, సర్పంచ్ వసుంధర, లేపాక్షి, కోడిపల్లి సర్పంచులు ఆదినారాయణ, మంజునాథ్, ఎంపీటీసీ సభ్యుడు అశ్వత్తప్ప, స్థానిక నాయకులు హనుమంతప్ప, తిప్పన్న, గంగప్ప, నారాయణప్ప, అశోక్, ప్రభాకర్, క్రిష్టప్ప పాల్గొన్నారు.

చిలమత్తూరులో టీడీపీకి షాక్



వేణురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ సమక్షంలో పార్టీలో చేరిన ముస్లిం కుటుంబాలు

చిలమత్తూరు: చిలమత్తూరులో టీడీపీకి గట్టి షాక్ తగిలింది. 100 మైనారిటీ కుటుంబాలు గురువారం నియోజకవర్గ నాయకుడు వేణురెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘనీ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. మండల కేంద్రానికి చెందిన మైనారిటీలు రహమ్‌తుల్లా, సుహాని, సాలెహా, ఇద్దు, అస్లాం బాషా, భక్తర్వలి, వై.రహ్మతుల్లా, మదారి, ఇజాయతుల్లా, ఇనాయత్ భాషా, ఇమాన్ బాషాతో పాటు వంద కుటుంబాలు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పాలనకు ఆకర్షితులై పార్టీలోకి వచ్చినట్లు వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక, ఎంపీ అభ్యర్థి శాంతమ్మను గెలిపించుకుంటామన్నారు. వేణురెడ్డి, అబ్దుల్ ఘనీ మాట్లాడుతూ.. మైనారిటీలకు 4 శాతం రిజర్వేషన్ల కొనసాగింపు వైఎస్ జగన్‌తోనే సాధ్యమన్నారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు వృద్ధులు, వికలాంగులపై కక్ష తీర్చుకుంటున్నారని మండిపడ్డారు. వీళ్లు పొరపాటున అధికారంలోకి వస్తే పేద ప్రజల జీవితాలను అంధకారంలోకి నెడతారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, సర్పంచ్ సంధ్య, ఎంపీటీసీలు రాఘవేంద్రరెడ్డి, ఆదినారాయణ, మైనారిటీ నాయకులు అన్సర్ అహ్మద్, షాకీర్, నయిముల్లా, నవాబ్, అయూబ్, సీనియర్ నాయకులు కొటిపి హనుమంతరెడ్డి, రామకృష్ణారెడ్డి, సుందరరాజు, అమరనాథ్‌రెడ్డి, సానె ప్రభాకర్‌రెడ్డి, బాబేనాయక్, సింగిల్‌విండో చైర్మన్ హనుమంతరెడ్డి, కులశేఖర్ రెడ్డి, హరి, శంకర్‌రెడ్డి, విష్ణు, నరేష్, నవీన్, రామచంద్రారెడ్డి, శ్రీనాథ్, నాగభూషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి ప్రచారం

సోమందేపల్లి: సుద్దగుంటపల్లిలో శుక్రవారం సాయంత్రం రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి ఉషా శ్రీ చరణ్ ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

సిద్ధ ఔషధ కంటి శిబిరం

పావగడ: స్థానిక రోటరి రంగమందిరంలో భద్రావతి సర్వో జన ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సిద్ధ ఔషధ కంటి చుక్కల ఉచిత చికిత్స శిబిరానికి జనం పోటెత్తారు. సుమారు 4 వేల మంది హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారు. రోటరి క్లబ్ అధ్యక్షుడు సత్య లోకేశ్ మాట్లాడారు. ప్రతి నెలా 4 న స్థానిక రోటరి రంగ మందిరంలో శిబిరం నిర్వహిస్తామన్నారు. ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్. రామాంజినప్ప మాట్లాడుతూ తమిళనాడు లోని దిండిగల్ లో తయారైన ఈ సిద్ధ ఔషధాన్ని పారంపర్య వైద్యుడు భద్రావతి పట్టణానికి చెందిన మోక్షానంద స్వామి తయారు చేసి ఔషధాన్ని ఉచితంగా పావగడ కు అందించాడన్నారు.

నేడు శిరివరంలో ఎన్నికల ప్రచారం

లేపాక్షి: శిరివరం, గోపిందేవరపల్లి, తిరుమలదేవరపల్లిలో శుక్రవారం ఉదయం 7 గంటలకు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి తెలిపారు. ప్రచారానికి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు దీపిక, శాంతమ్మ హాజరవుతారని పేర్కొన్నారు.